నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం 22 ఏప్రిల్ 2024 పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు


# ప్రతిపక్ష కూటమిది అనైతిక కలయిక

**-అధికారం కోసం తప్ప ఆశయం కోసం కాదు.**
**-ఎన్నికల్లో నెల్లూరు జిల్లా క్లీన్ స్వీప్ చేస్తాం.**
**-ఓటు ట్రాన్స్ఫర్ ప్రసక్తే లేదు.**
**- నెల్లూరులో జనసేన ఇతర పార్టీలు కనుమరుగు.**



**నెల్లూరు, (మేజర్ న్యూస్)** ప్రతిపక్ష కూటమి తెలుగుదేశం పార్టీ, బీజేపీ, జనసేన పార్టీలు కేవలం అధికారం కోసం తప్ప ఆశయం కోసం, లక్ష్యం కోసం ఒక్కటవ్వలేదని, వారి కలయిక అనైతిక కలయికని నెల్లూరు వైఎస్సార్సీపీ లోక్ సభ అభ్యర్థి విజయసాయి రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం రామ్మూర్తినగర్ లోని తన కార్యాలయంలో జనసేన ముఖ్యనేతలు ప్రవీణ్, శ్రీకాంత్ లు తమ అనుచరులతో కలిసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు సిటీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎండీ ఖలీల్ అహ్మద్ ల ఆధ్వర్యంలో విజయసాయి రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ మేరకు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ కమ్యూనిస్టు భావజాలం ఉన్న పార్టీగా చెప్పుకొని, బడుగు బలహీన వర్గాలకు ఉన్నత శిఖరాలు ఎక్కిస్తామని చెప్పి చివరకు చంద్రబాబు నాయుడుకి పూర్తిగా తొత్తుగా మారిపోయారని అన్నారు. తాము అధికారంలోకి రావాలి అంటూ చివరకు 21 స్థానాలకే పరిమితమైపోయారని అన్నారు. గతంలో 175 స్థానాల్లో పోటీ చేస్తే ఒక్క స్థానం దక్కిందని, ఇప్పుడు కేవలం 21 స్థానాల్లో పోటీచేసి ఆ ఒక్కటి కూడా దక్కించుకోలేని స్థితికి ఆ పార్టీ వచ్చిందని అన్నారు. జనసేన పార్టీకి మనుగడ లేదని భావించి ఆ పార్టీ నుంచి బయటకు వస్తున్నారని అన్నారు.తమ కష్టాన్ని పవన్ కళ్యాణ్ తాకట్టుపెట్టారని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ నుంచి ఇటీవల జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. అదేటులో శ్రీకాంత్, ప్రవీణ్ పలువురు చేరారని అన్నారు.హూఇదే సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న జనరంజక పాలన, బడుగు బలహీన వర్గాలకు నిజమైన న్యాయం కేవలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని వారు గ్రహించారని అన్నారు.

నెల్లూరులోనే కాక రాయలసీమలోనూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వైఎస్సార్సీపీలో చేరారని అన్నారు. పవన్ కళ్యాణ్ సొంత సామాజిక వర్గం ఆయనపై తీవ్ర అసంతృప్తి ఉందని, ఆ సామాజిక వర్గాన్ని తన స్వప్రయోజనాల కోసం తాకట్టుపెడుతున్నాడని వారు భావిస్తున్నారని అన్నారు.

కావున ఓటు ట్రాన్స్ ఫర్ జరగదని అన్నారు. ప్రజలు జగన్మోహన్ రెడ్డి సారధ్యంలోని వైఎస్సార్సీపీకి 175కి 175 అసెంబ్లీ స్థానాలు, 25కి 25 పార్లమెంట్ స్థానాలు ఇస్తారని అన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలో జనసేన ఖాళీ అవుతుంది. అలాగే మిగతా రాజకీయ పార్టీలు కూడా ఖాళీ అవుతాయని అన్నారు. తేదేపా కుట్రలకు ప్రజలు ఫుల్ స్టాప్ పెడతారని అన్నారు. ప్రచారంలో ప్రజలు తమ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని, ప్రజల నుంచి వస్తున్న స్పందన అపూర్వమని, తన అధినాయకుడిపై ప్రజలు వారి గుండెల్లో ఉన్న ప్రేమను బయటపెడుతున్నారని అన్నారు.హూనున్న ఎన్నికల్లో నెల్లూరులో పార్లమెంట్ స్థానంలో పాటు 7 అసెంబ్లీ నియోజక వర్గాలను వైఎస్సార్సీపీ కైవసం చేసుకుంటుందని అన్నారు.హూదేపా ప్రజలకు మభ్యపెట్టి, మోసగించి ఏదోరకంగా అధికారంలోకి రావాలని చూస్తుందే తప్ప ప్రజలకు మేలు చేయాలన్న భావన ఆపార్టీ నాయకుల్లోనూ, చివరకు అధినాయకుడిలోనూ లేదని అన్నారు.వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన కొద్ది రోజులుగా వైఎస్సార్సీపీ నెల్లూరు లోక్ సభ అభ్యర్థి విజయసాయి రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీలో చేరికలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని అన్నారు. జనసేన పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీగా

పనిచేసిన ప్రవీణ్, అలాగే బీజేపీ-జనసేన పార్టీల సమన్వయకర్తగా ఉన్న శ్రీకాంత్ తమ మిత్రులు, అనుచరులతో కలిసి పార్టీలో చేరారు. అనేక మంది పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారని అన్నారు. వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు.జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైఎస్సార్సీపీలో చేరుతున్నామనిహూజనసేన ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ప్రవీణ్ తెలిపారు. వైకాపా గెలుపుకు కృషి చేస్తున్నామని అన్నారు. జనసేన బీజేపీ పార్టీలహూసమన్వయకర్తగా పనిచేసిన శ్రీకాంత్ మాట్లాడుతూ తాము జనసేన పార్టీలో ఉండి 10 సంవత్సరాల కాలం వృధాచేసుకున్నామని అన్నారు. 2014 లో జనసేన పార్టీ ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తమది కమ్యూనిస్టు భావజాలం అని, చెగురువీరా ఆశయాలని చెప్పి చివరకు మత పిచ్చి, కుల పిచ్చి ఉన్న పార్టీతో జతకట్టి మాతో వారికి ఓట్లు వేయిస్తున్నాడనిఅన్నారు. ఎవరు అధికారంలో ఉంటే వారిని గద్దె దించాలన్నదే పవన్ కళ్యాణ్ ఎజండా అని అన్నారు. ఆయన పేద ప్రజలకు ఎటువంటి న్యాయం చేసేదీలేదు, కనీసం ఆయన పార్టీలోపనిచేసిన కార్యకర్తలకూ న్యాయం చేయలేడని అన్నారు. అటువంటి వ్యక్తి సామాజిక న్యాయం అంటుంటే ఆశ్చర్యం కలిగిస్తోందని అన్నారు.

## మీ ఇంట్లో మంచి జరుగు ఉంటే ఓటేయండి

**- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి**



**మర్రిపాడు (మేజర్ న్యూస్)** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేశవ్యాప్తంగా ఎన్నడూ లేని విధంగా అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న సంగతి ప్రజలందరి ఆత్మకూరు వైసీపీ అభ్యర్థి మేకపాటి విక్రం రెడ్డి గుర్తు చేశారు. ఆయన శనివారం నాగినేని గుంట సింగనపల్లి పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో వైసీపీ ప్రభుత్వం వల్ల మంచి జరుగుంటే ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఓటర్లకు కరపత్రాలు అందజేసి ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిని తిరిగి తనను గెలిపిస్తే జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు కొనసాగుతాయి అన్నారు ఆ పంచాయతీల్లో పూలతో ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో పంచాయతీ పెద్దలు నాయకులు వెంకట్ రెడ్డి శ్రీనివాసులు భాస్కర్ గోపవరం కాశిరెడ్డి మండల కన్వీనర్ బొర్రా వెంకట సుబ్బారెడ్డి మండల కన్వీనర్ నాయుడు గంగవరపు శ్రీనివాసులు నాయుడు వేణుగోపాల్ రెడ్డి మేరావలి షేక్ మౌలాలి కాన్స తదితర వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు పేరు చెబితే గుర్తుకొచ్చే పథకం ఒకటైన ఉందా....

**- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల**



**నెల్లూరు (మేజర్ న్యూస్)**40 సంవత్సరాల రాజకీయ చరిత్ర, 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా పని చేసిన నారా చంద్రబాబు నాయుడు పేరు చెబితే ఎప్పటికీ గుర్తుకొచ్చే ఒక్కటంటే ఒక్క పథకమైన ఉందా అని...?? నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. ఆదివారం ఉదయం 19వ డివిజన్ లెక్చర్స్ కాలనీలో పార్టీ సీనియర్ నాయకులు కె.వి.ఆర్ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమావేశానికి హాజరైన స్థానిక ప్రజలను ఉద్దేశించి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నివసించేవారు చదువుకున్న చాలా తెలివి కలిగిన వారని వారందరూ విజ్ఞతతో ఒకసారి ఆలోచించి నేటి రోజుల్లో ప్రజలకు ఎవరు మేలు చేస్తున్నారు...అని గమనించి ఓటు వేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ ఆత్మీయ సమావేశంకు 19వ డివిజన్ వైసీపీ ముఖ్య నాయకులు కొండేటి శివారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పోట్లూరు స్రవంతి, స్థానిక డివిజన్ ఇన్చార్జీలు పచ్చ రవి, వారాల లక్ష్మీనారాయణ, జల్లి కుమార్, పార్టీ నాయకులు పుట్టా విజయకుమార్ రెడ్డి, దేవుళ్ళ స్వరూప్ రెడ్డి, కొండేటి రఘురామిరెడ్డి, కే. సుకుమార్ రెడ్డి, నెల్లూరు శ్రీనివాసులు నాయుడు, సుధాకర్ రెడ్డి, బిరదవోలు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎక్కడికిపోయినా త్రాగునీరు, స్మశాన వాటిక సమస్యలు...-వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**ఇందుకూరుపేట(మేజర్ న్యూస్)**ఇందుకూరుపేట మండలంలో పలు మజరాలలో కోవూరు నియోజకవర్గ ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత నాగరాజు తోపు వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అందులో ముఖ్యంగా కొన్ని నెలల క్రిందట ఓపెన్ చేసిన వాటర్ ప్లాంట్ ని కనీసం వాడుకలో లేదని నాగరాజు తోపు గ్రామస్తులు వాపోయారు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అక్కడ ప్రజల నుండి తెలుసుకున్న పలు సమస్యలు పరిష్కరిస్తానని నాగరాజు తోపు ప్రజలకి హామీ ఇచ్చారు. అనంతరం కాలువ మూల కండ్రిగ వద్ద ప్రజల నుండి పలు సమస్యలను అర్జీ రూపంలో స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని మాటిచ్చారు. ముఖ్యంగా తాగునీటి సమస్యపై ప్రజలు విన్నవించుకున్నారు. ప్రభుత్వం రాగానే వెంటనే మొదటి సమస్యగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వెంకటేశ్వరపురం అలియాస్ గడ్లకాలవ సంగం వద్దకి చేరుకొని అక్కడి ప్రజలతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పొన్నబోయిన చెంచు కిషోర్ బాబు, కైలాసం ఆదిశేషారెడ్డి, పెనుబల్లి రామచంద్ర నాయుడు, పెనుబల్లి చైతన్య, ఉదయ్ కుమార్ గౌడ్, చేవూరు శ్రీనివాసులురెడ్డి, చేవూరు కళ్యాణ్ రెడ్డి, బిజెపి నాయకులు, కైలాసం శ్రీనివాసరెడ్డి, రాజేంద్ర, కేతిరెడ్డి అవినాష్ రెడ్డి, వినయ్, గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారుఌ్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమావేశానికి హాజరైన స్థానిక ప్రజలను ఉద్దేశించి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నివసించేవారు చదువుకున్న చాలా తెలివి కలిగిన వారని వారందరూ విజ్ఞతతో ఒకసారి ఆలోచించి నేటి రోజుల్లో ప్రజలకు ఎవరు మేలు చేస్తున్నారు...అని గమనించి ఓటు వేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పోట్లూరు స్రవంతి, స్థానిక డివిజన్ ఇన్చార్జీలు పచ్చ రవి, వారాల లక్ష్మీనారాయణ, జల్లి కుమార్, పార్టీ నాయకులు పుట్టా విజయకుమార్ రెడ్డి, దేవుళ్ళ స్వరూప్ రెడ్డి, కొండేటి రఘురామిరెడ్డి, కే. సుకుమార్ రెడ్డి, నెల్లూరు శ్రీనివాసులు నాయుడు, సుధాకర్ రెడ్డి, బిరదవోలు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# నెల్లూరు నియోజకవర్గం

## వీపీఆర్ కి స్వగ్రామస్థుల ఆత్మీయ అభినందన



నెల్లూరు ( మేజర్ న్యూస్)నెల్లూరు పార్లమెంట్ స్థానం నుంచి ఎన్‌డీఏ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భంగా ఆయన స్వగ్రామమైన అల్లూరు మండల ఇందుపూరు నుంచి పెద్ద సంఖ్యలో గ్రామస్థులు విపిఆర్ నివాసానికి ఆదివారం వచ్చి అభినందనలు తెలియ చేశారు. ఎన్నికలలో విజయం సాధించాలని గ్రామస్థులు ఆకాంక్షించారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మారుమూల గ్రామంలో పుట్టి పారిశ్రామికవేత్తగా దేశ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు సంపాదించడం తమకెంతో గర్వకారణమన్నారు. వేమిరెడ్డి గెలుపు కోసం పార్టీలకు అతీతంగా ఇందుపూరుకు చెందిన యువకులు గ్రామగ్రామాన తిరిగి ప్రచారం చేస్తారని ఈ సందర్భంగా ఇందుపూరు వాసులు తెలిపారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని కలిసి అభినందనలు అందచేసిన వారిలో పవన్ శంకర్ రెడ్డి, ఇందుపూరు మాజీ సర్పంచ్, గునపాటి ఫణికుమార్, టిడిపి నాయకులు, ఎందేటి హరికృష్ణ అల్లూరు మండల తెలుగు యువత అధ్యక్షులు, అంబటి రాజేంద్ర మరియు దాసరి వెంకటేశ్వర్లు తదితరులున్నారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం స్వగ్రామం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించాలని వారు కోరారు. దీనికి సమ్మతించిన వి.పి.ఆర్ ... సోమవారం నామినేషన్ అనంతరం సాయంత్రం 4 గంటలకు ఇందుపూరులో పర్యటించి గ్రామస్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయనున్నారు.

## వేరుబోట్లపల్లి టీడీపీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం



కలువాయ మేజర్ న్యూస్ మండలంలోని వెరుబోట్లపల్లి గ్రామ పంచాయతీ లో మండల టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు ప్రచారాన్ని ఉధృతం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ శాసనసభ సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ను, ఎంపీ అభ్యర్థిగా వరప్రసాద్ రావు ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ కురుగొండ రామకృష్ణకు బీఫామ్ ఇవ్వడం సంతోషం అన్నారు. అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర నాయుడు, చల్లా రఘురాం రెడ్డి, చల్లా బుజ్జిరెడ్డి,గడ్డం కిషోర్ రెడ్డి, జగదల్ నాయుడు, చింతలా త్మకూరు సర్పంచ్ వేలూరు ప్రభావతి,గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు

## నాన్నగారు విజయం సాధించడం ఖాయం - ఆదాల హిమబిందు

### 1వ డివిజన్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన ఆదాల హిమబిందు



నెల్లూరు (మేజర్ న్యూస్ ) నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి విజయ సాధించడం ఖాయమని ఆదాల హిమ బిందు తెలిపారు. గడిచిన ఐదేళ్ల పరిపాలనలో వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమం ద్వారా ప్రతి గడపకు ప్రయోజనం చేకూరిందని నెల్లూరు రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిగారి కుమార్తె ఆదాల హిమబిందు చెప్పారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం రూరల్ నియోజకవర్గం లోని 1వ డివిజన్లో స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు, ప్రజలు, మహిళలతో కలిసి వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిల కు మద్దత్తుగా ఆదాల హిమబిందు ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరించి ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. జగనన్న ప్రభుత్వంలో తమకు సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం చేకూరిందని ప్రజలు వివరించడం, రూరల్ నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి 150 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేయడం వంటి అంశాలను ప్రజలు వివరించడంతోపాటు రానున్న ఎన్నికల్లో రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి ఓటు వేస్తామని చెప్పడం సంతోషంగా ఉందని ఆదాల హిమబిందు తెలిపారు. వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి విజయానికి మద్దత్తుగా నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి దిశనిర్దేశంలోఆదాల హిమబిందు ఇంటింటా ఎన్నికల చేపడుతున్నారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన ఆదాల హిమబిందుకు ప్రజలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ నారాయణరెడ్డి పేటలో ఆ డివిజన్ కార్పొరేటర్ జానా నాగరాజ్ గౌడ్, మాజీ కార్పొరేటర్ లేబూరు పరమేశ్వరరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు వాల్మెటీ లక్ష్మీ నారాయణరెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ ఒట్టూరు సుధాకర్ యాదవ్, నాపా సుబ్బారావు, వాల్మెటీ సుధాకర్ రెడ్డి, మౌలా, నగర పార్టీ మహిళా అధ్యక్షురాలు కాకుటూరు లక్ష్మీ సునంద, ఏపీ స్టేట్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, నగర పార్టీ అధ్యక్షులు వేలూరు శ్రీధర్ రెడ్డి, రొంపిచర్ల సుబ్బారెడ్డి, కల్లూరు లక్ష్మిరెడ్డి, నందూరి హరితరెడ్డి, ముంగమూరు భార్గవిరెడ్డి, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## విజయసాయిరెడ్డి అభివృద్ధి చేస్తారు ఆశీర్వదించండి

### సునంద విజయసాయిరెడ్డి



నెల్లూరు, (మేజర్ న్యూస్)గతంలో ఎన్నడూ లేని విధంగా నెల్లూరు అభివృద్ధికి తన భర్త నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి ప్రత్యేక మేనిఫెస్టో రూపొందించారని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ తప్పక నెరవేరుస్తారని సునంద విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు సిటీ, 11వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ గోతం అరుణ, పార్టీ నాయకులు బాలకృష్ణ తో కలిసి ఎన్టీఆర్ నగర్ లో ఆదివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు జిల్లా తాళ్ళపూడి విజయసాయిరెడ్డి స్వగ్రామభని సొంత జాల్లాకు సేవచేసుకునే అవకాశం రావడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. నెల్లూరు అభివృద్ధికి ఎంపీగా విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యే గా ఖలీల్ అహ్మద్ ను ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. అంతకు ముందు స్థానిక కార్పొరేటర్ గోతం అరుణ మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా ఏ ఇంటికెళ్లినా ప్రజలు చిరునవ్వుతో స్వాగతం పలుకుతున్నారని, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని అన్నారు. విజయసాయి రెడ్డి నెల్లూరు వాసి అని, ప్రత్యేక మేనిఫెస్టో రూపొందించి ఈ ప్రాంతం అభివృద్ధికి కంకణం కట్టుకున్నారని, ప్రజలు ఆయనకు ఓటువేసి ఆశీర్వదించాలని కోరారు. పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మొయిల్ల గౌరి మాట్లాడుతూ ప్రచారంలో ప్రజలు ఆదరిస్తున్న తీరు చూస్తే నెల్లూరు పార్లమెంట్ స్థానంతో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరేసస్తుందన్న ధీమా మరింత బలపడుతోందని అన్నారు. ప్రచారంలో ప్రతి గడపకూ వెళ్లి మేనిఫెస్టో కరపత్రాలు అందించి అందులోని అంశాలను వివరించారు. మహిళలు అడుగడుగునా హారతులిచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో పార్టీ మహిళా నేతలు అపూర్వ, కర్తం జ్యోతి, వెంకటాచలం హిమబిందు, స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర సుభిక్షం... వైసిపి తోనే సాధ్యం

### -మరలా ఆశీర్వదించి గెలిపించండి

### -సమస్యల పరిష్కరణకు కృషి చేస్తా

### -ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి

అనంతసాగరం (మేజర్ న్యూస్) రాష్ట్ర ప్రజల సంక్షేమానికి, సుభిక్షానికి వైసిపి ప్రభుత్వం కట్టుబడి భవిష్యత్తులోనూ ఉంటుందని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. అనంతసాగరం మండలంలోని ఎగువపల్లి, గుడి గుంట, చిలకలమర్రి గ్రామాలలో ఆదివారం ముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో విక్రమ్ రెడ్డికి హారతులతో మహిళలు స్వాగతం పలికారు. ఆయా పంచాయతీల్లో గడిచిన ఐదేళ్లలో ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు, అభివృద్ధి పనులను ఆయన వివరించారు. అభివృద్ధి లేదని టిడిపి నాయకులు అంటుండడం వారి అవివేకతకు అద్దం పడుతోంది అన్నారు. విద్య ఆరోగ్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది అని గుర్తు చేశారు. తనను ఆశీర్వదించి మెజారిటీతో గెలిపించాలని, ప్రతి సమస్య పరిష్కరణకు తన వంతు తప్పక కృషి చేస్తానని అన్నారు. ఇచ్చిన మాటను చేసిన వాగ్దానాన్ని మేకపాటి కుటుంబం ఎప్పుడు మరువదని కార్యసాధనకు కట్టుబడి ఉంటుందని అన్నారు. రాబోవు ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం వస్తుందని ఓటర్లు ప్రజా రంజిత పాలనకే పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సద్ద రవీంద్రారెడ్డి, ఎంపీపీ





సంపూర్ణమ్మ, సచివాలయాల కన్వీనర్ అక్కలిరెడ్డి అంకిరెడ్డి, సీనియర్ నాయకులు పోలిరెడ్డి, గుండు బోయిన వెంకటరమణ, సిద్ధన పెంచల రెడ్డి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కోవూరు నియోజకవర్గం

### ఆత్మకూరు పట్టణంలో వైసిపినేతల ముమ్మర ప్రచారం





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని పలు వార్డుల పరిధిలో ఆదివారం వైసిపి నాయకులు ముమ్మరంగా పర్యటించి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 20,19,7వవార్డుల్లో వారు ఇంటింటికెళ్ళి కరపత్రాలు పంపిణీ చేశారు. ఎన్నికల్లో వైసిపి ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డిలను అందరూ ఆదరించాలని, ఓట్లేసి విజయం చేకూర్చాలని వారు కోరారు. ఈఐదేళ్ళ జగనన్న సంక్షేమపాలనలో అనేక ప్రయోజనాలు లభించాయని, మళ్ళీ ఆయన్నే ముఖ్యమంత్రిగా చేసుకుంటే ఇంకా మరింతగా సంక్షేమఫలాలు పొందగలరని వారు ప్రజలకు తెలిపి ఓట్లభ్యర్థించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, బిఎస్‌ఆర్ ట్రస్ట్ చైర్మెన్ బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మెన్ ఇందూరు వెంకటరమణారెడ్డి,కౌన్సిలర్ మహబూబ్‌బాషా, కౌన్సిలర్ సయ్యద్ నౌషాద్‌బేగమ్, నాయకులు పూనూరు రమేష్‌రెడ్డి, సాధిక్, రహీమ్, నందవరం ప్రసాద్, కోర్సిపాటి కిషోర్‌రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, వెంగళరెడ్డి, తోడేటి మణి, నజీర్, నందవరం ప్రతాప్, శ్రీను, మహేష్, జమీర్‌బాషా, దాసు, మల్లెంకొండయ్య, బాబు, అనిల్, దిలీప్, కొప్పోలు వెంకటేశ్వర్లు, కలామ్, దీపక్, సునీల్, సమీవుల్లా, షరీఫ్, ఖాజావలి, గాబ్రియేల్, రమేష్, ప్రకాష్,పీరా, సుకుమార్, వెంగయ్య, సురేష్, కాకుమూరు నానీ, మీరామొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### 5వవార్డులో మాజీ ఉపమండలాధ్యక్షుడు ప్రచారం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని 5వ వార్డు పరిధిలో మాజీ ఉపమండలాధ్యక్షుడు నలిశెట్టి శ్రీనయ్య, జిల్లా వాల్మీకిబోయ సంక్షేమసంఘ అధ్యక్షుడు నల్లబోతుల వెంకటేశ్వర్లు తదితరులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు ఇంటింటికెళ్ళి కరపత్రాలను అందజేసి తెలుగుదేశం ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డికి ఓట్లేసి విజయం చేకూర్చాలని కోరారు. ఆనం రామనారాయణరెడ్డి గతంలో చేసిన అభివృద్ధిని గుర్తించాలని, మళ్ళీ అలాంటి అభివృద్ధిని కోరుకుంటూ ఆయనకు ఓట్లేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించండి :ఎంపీపీ తూమాటి



**చేజర్ల, మేజర్ న్యూస్:**స్వాతంత్రం వచ్చిన తరువాత మన రాష్ట్రంలో ఇప్పటి వరకు పాలించిన ఏ ప్రభుత్వం గాంధీజి కలల కన్న గ్రామ స్వరాజ్యాన్ని అమలు చేయలేదని, వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత మన అందరి పేదల ప్రభుత్వానిదేనని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆదివారం మండల కేంద్రమైన చేజర్లలోని వైశ్య బజార్లో ఎన్నికల ప్రచారంలో ఈ సందర్భంగా వారు నెల్లూరు పార్లమెంట్ సభ్యునిగా ఎంపీ విజయసాయిరెడ్డిని, ఆత్మకూరు శాసనసభ్యునిగా మళ్లీ విక్రమ్ రెడ్డిని గెలిపించాలంటూ విజ్ఞప్తి చేస్తూ కరపత్రాలను పింణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబం తమకు అభివృద్ధి,సంక్షేమం అందితేనే ఓటు వెయ్యాలని జగన్ మోహన్ రెడ్డి కోరుతున్నారని, అలాంటి దమ్ము ధైర్యం ప్రతిపక్ష పార్టీలకు ఉందా అని ప్రశ్నించారు. ఆత్మకూరు నియోజకవర్గంలో దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని, ఆయన సోదరుడు విక్రమ్ రెడ్డి వాటన్నింటిని ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ వస్తున్నారని పేర్కొన్నారు. ఆయనను మళ్లీ గెలిపిస్తే నియోజకవర్గాన్ని పూర్తిగా అభివృద్ధి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉడత పుల్లయ్య యాదవ్ , వార్డుభ్యులు కృష్ణం హజరత్ బాబు, వంగవరుగు రామోహన్ రెడ్డి, పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, గువ్వల బాలయ్య, సత్తు వెంకటేశ్వర్లు, వేలూరు పెంచలయ్య, వంగవరుగు శివరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమికి మద్దతుగా ముమ్మరంగా ప్రచారం

**- రాబోయేది టిడిపి ప్రభుత్వమే**

**-బొద్దుకూరి మహేష్ మాదిగ**

**మర్రిపాడు మేజర్ న్యూస్:**ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ సాధనకై ఈ నెల 24 న కావలిలో జరిగే పార్లమెంట్ స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా లిఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ హాజరు అవుతారని తెలిపారు. ఆదివారం మర్రిపాడు మండలం డీసీపల్లి,నందవరం గ్రామాలలో ప్రచారాన్ని గడపగడపకు ప్రచారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నేతలు ఎస్సీ వర్గీకరణకు అండగా నిలిచిన ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి గెలుపే మా లక్ష్యం అని ఆత్మకూరు నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దిన ఈ లాంటి సేవ భావం కలిగిన ఆనం రామనారాయణరెడ్డి లాంటి గొప్ప వ్యక్తిని గెలిపించుకునే భాద్యత ప్రతి మాదిగ బిడ్డ మీద ఉందని అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ జరగాలంటే మనకు మద్దతు తెలిపిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారికి మనం చేయూత నివ్వడం చాలా అవసరమని అదేవిధంగా లినెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపు మన గెలుపుగా భావించి మనం ఆత్మవిశ్వాసంతో ముందుకు నడవాలని పార్లమెంట్ లో ఎస్సీ వర్గీకరణ సమస్యకు పరిష్కారం దక్కాలని కోరుకునే ప్రతి మాదిగ బిడ్డ ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఏడు నియోజకవర్గాల అభ్యర్థులను గెలిపించుకునే భాద్యత ఉందని మన ఎస్సీ వర్గీకరణ పట్టని జగన్ మోహన్ రెడ్డికి మాదిగల్ని ఓటు అడిగే హక్కు లేదని అన్నారు. అదేవిధంగా ఈ నెల24 కావలిలో జరగబోయే పార్లమెంట్ స్థాయి సమావేశానికి ఆత్మకూరు నియోజకవర్గం నుండి అత్యధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మంద నరేంద్ర మాదిగ,మంద నాగరాజు మాదిగ,గ్రామంలో మాదిగ పెద్దలు యువకులు విద్యార్థులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు

## యువతకు పార్టీలో అధిక ప్రాధాన్యత - ఎమ్మెల్యే మేకపాటి



**మర్రిపాడు మేజర్ న్యూస్:**వైఎస్సార్సీపీలో యువతకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తారని, పార్టీలో యువత అధికంగా చేరి పార్టీలో బలోపేతానికి కృషి చేస్తున్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం బ్రహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో అనంతసాగరం మండలం మంచాలపల్లికి చెందిన 120 మంది యువకులు వైఎస్సార్సీపీ నాయకులు ఊరిబిండి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేకపాటి సమక్షంలో పార్టీలో చేరడంతో వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఈ సందర్నంగా ఎమ్మెల్యే మేకపాటి వారికి సూచించారు.

## చిలకపాడులో వైసీపీకి భారీ షాక్



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలంలోని చిలకపాడు పంచాయతీలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. గ్రామానికి చెందిన బొర్రా సుబ్బారెడ్డి మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో యువత ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆనం రామ నారాయన్ రెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. గ్రామంలో కాకుండా పంచాయతీ పరిధిలో వైసీపీ కంచుకోటగా ఉన్న తరుణంలో యువత టిడిపి తీర్థం పుచ్చుకోవడంతో బలోపేతం అవుతుంది. ప్రధానంగా మండల కన్వీనర్ జే సి ఎస్ కన్వీనర్ ఉన్న గ్రామంలో టిడిపి బలోపేతం అవుతుండడంతో వైసీపీ శ్రేణుల్లో నిరుత్సాహం మొదలవుతుంది. ఏది ఏమైనప్పటికీ పంచాయతీ పరిధిలో టిడిపి బలోపేతం అవడం గమనార్హం. ఇటీవల గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పులుకొల్లు బ్రహ్మయ్య కూడా చేరారు. ఇదే క్రమంలో మండల పరిధిలోని భీమవరం కు చెందిన వెంకటరత్నం కూడా టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. దీంతో ఆనంకు మండలంలో పట్టు లభించింది. మేకపాటి స్వగ్రామమైన బ్రాహ్మణపల్లి సర్పంచి కూడా టిడిపి తీర్థం పుచ్చుకోవడంతో మండల ప్రజల్లో చర్చనీయాంశమైంది. వీరందరినీ ఆనం రామ నారాయన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కర్తం ప్రతాప్ రెడ్డి

**నెల్లూరు (మేజర్ న్యూస్)**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కర్తం ప్రతాప్ రెడ్డిని నియమించారు. ఈ మేరకు వైయస్సార్ కాంగ్రెస్



పార్టీ కేంద్ర కమిటీ నుంచి అధికారికంగా ప్రకటించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారు. 14 డివిజన్ కార్పొరేటర్ గా ఆయన భారీ ఆధిక్యంతో గెలుపొందారు. డిప్యూటీ మేయర్ వస్తుందని భావించిన చివరి నిమిషంలో ఆ పదవి చేజారింది. ఎట్టకేలకు కర్తం ప్రతాప్ రెడ్డిని గుర్తించి రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు.

# నేడే ఆత్మకూరులో "ఆనం" నామినేషన్



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు శాసనసభ నియోజకవర్గానికి తెలుగుదేశం అభ్యర్థిగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు వేలాదిమంది సమక్షంలో మాజీ మంత్రి, టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈనెల22వతేదీ సోమవారం ఉదయం ఆత్మకూరు పట్టణంలోని పంటవీధిలోని అంకమ్మమాను వద్ద ప్రత్యేక పూజలనంతరం సత్రం సెంటర్‌లోని శ్రీ వాసవీకన్యాకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడనుండి ర్యాలీగా మున్సిపల్ కార్యాలయం వరకు వెళ్ళి అక్కడ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణికి నామినేషన్‌పత్రాలు సమర్పించనున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీనుండి వేలాదిగా టిడిపి,బిజెపి,జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు వేలాదిగా తరలివచ్చి తనను ఆశీర్వదించి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రామనారాయణరెడ్డి కోరారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు, రాష్ట్ర తెలుగుదేశం ఆర్గనైజింగ్ కార్యదర్శి గూటూరు మురళీకన్నబాబు, నెల్లూరు కిమ్స్‌హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్ తాళ్ళూరు గిరినాయుడు, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి తదితరులు , ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్నిమండలాలకు, మున్సిపాలిటీకి చెందిన వేలాదిగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, ప్రజలు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు మాజీ కార్పోరేటర్ ఆనం రంగమయూర్‌రెడ్డి, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి,అన్నిమండలాల ,పట్టణ టిడిపి అధ్యక్షులు,ప్రధానకార్యదర్శులు, ఆనం రామనారాయణరెడ్డి కుమార్తె ఆనం కైవల్యారెడ్డి, ఇతర కుటుంబసభ్యులు తదితరులు కూడా హాజరుకానున్నారు. ఈకార్యక్రమానికి స్థానిక నాయకులు అన్ని ఏర్పాట్లు గావించారు. హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండేలా ఏర్పాట్లు గావించారు. అందరి ఆశీస్సులతో అందరి సమక్షంలో ర్యాలీగా వెళ్ళి ఆనం రామనారాయణరెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారు.

# జెఆర్‌పేటలో టిడిపి నేతల ముమ్మర ప్రచారం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని 4వవార్డు పరిధిలో తెలుగుదేశం నాయకులు ఆదివారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం ఎంపి అభ్యర్థి వేమిరెడ్డిప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డికి అందరూ ఓట్లేసి విజయం చేకూర్చాలని వారు ప్రజలను కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఆత్మకూరు అభివృద్ధిప్రదాత, నెల్లూరుజిల్లా సేవాప్రదాతలు ఆనం రామనారాయణరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను అందరూ ఆదరించి ఆశీర్వదించి ఓట్లేసి విజయం చేకూరిస్తే ఆత్మకూరు నియోజకవర్గం అన్నిరంగాల్లో శాశ్వత అభివృద్ధి సాధిస్తుందని, ఆనం రామనారాయణరెడ్డి గతంలో ఆత్మకూరులో సాధించిన అనూహ్య అభివృద్ధిని అందరూ గుర్తించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి, టిడిపి యూనిట్ ఇన్‌చార్జ్ దాసరి మధుసూధనరావు, తెలుగుదేశం నాయకులు కాపా వెంకటసుబ్బయ్య, దాసరి బాలకృష్ణ, దేవరాయపల్లి ధనుంజయ, ఏ.రాకేష్, డి.రిషికేష్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులను కించపరచడం, అభివృద్ధినిరోధకం మేకపాటి నైజం

### -టిడిపినేత "గూటూరు"ఘాటు విమర్శలు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** దళితులు,గిరిజనులను అవమానించడం, నిర్లక్ష్యం చేయడం, నియోజకవర్గ అభివృద్ధికి నిధులను ప్రభుత్వం నుండి సాధించలేకపోవడం మేకపాటి కుటుంబనైజమని మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిలపై రాష్ట్ర తెలుగుదేశం ఆర్గనైజింగ్ కార్యదర్శి గూటూరు మురళీకన్నబాబు ఘాటు విమర్శలు చేశారు. ఆయన ఆదివారం కరటంపాడులోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్రాహ్మణపల్లి దళితసర్పంచ్ ఓబులేశు, కరటంపాడు దళితమహిళా సర్పంచ్ పూనుగుంట రేవతిలచేత మాట్లాడించారు. మేకపాటి స్వగ్రామమైన బ్రాహ్మణపల్లిలో తాను సర్పంచ్‌గా గెలిచి మూడేళ్ళు దాటిందని, ఈనాటివరకు ఏమేమి నిధులు వస్తున్నాయో, ఏ పనులు చేస్తున్నారో తనకు సమాచారం లేదని, ఒక అగ్రవర్ణనేతను ఇన్‌చార్జ్‌గా ఏర్పాటుచేసి పాలనసాగించారని, తనకు సచివాలయంలో గదికానీ, కనీసం కుర్చీకానీలేదని ఓబులేశు వివరిస్తూ దళితుడినని చిన్నచూపు చూడడంతో తాను తీవ్రంగా మనస్థాపానికి గురై వైసిపిని వీడి తెలుగుదేశంలో చేరానని ఆయన పేర్కొన్నారు. కరటంపాడుకు చెందిన సర్పంచ్ రేవతి మాట్లాడుతూ తాను తెలుగుదేశం మద్ధతుతో గెలిచానని, తమపార్టీవారు ఎవరూ తన విధుల్లో ప్రమేయం లేదని, అయితే ప్రభుత్వపరంగా వివక్ష చూపారని, తన పంచాయతీలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేకపోయానని, ప్రజాసమస్యలు తీర్చలేకపోయానని ఆమె ఆవేదనతో తెలిపారు. అనంతరం వారి పరిస్థితిని వివరించిన కన్నబాబు దళితులను మేకపాటి కుటుంబీకులు ఎంతగా నిర్లక్ష్యం చేస్తున్నారో ఈ ఉదాహరణలని వివరించారు. ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ ఒక గిరిజన మహిళకాగా గతంలో ఒక సమావేశంలో కుర్చీకూడా లేకుండా చేశారని, ఆమెకు ఎమ్మెల్యేకానీ, అధికారయంత్రాంగం కానీ సహకరించనందున మనస్థాపంతో మరియు అభివృద్ధిని ఆకాంక్షించి తెలుగుదేశంలో చేరగా అమ్ముడుపోయిందని విమర్శించడంతోపాటు మాజీ ఎంపి ఆమె కులాన్ని ఉచ్ఛరించి కించపరిచారని, గిరిజనులను అవమానించారని కన్నబాబు విమర్శించారు. ఆత్మకూరు అభివృద్ధికి ప్రభుత్వం వద్ద నిధులు సాధించడంతో ఎమ్మెల్యే విఫలమయ్యారని,గతంలో ఏపిఐఐసి చైర్మెన్ కృష్ణయ్య ద్వారా పారిశ్రామిక పార్కుకు నారంపేట భూములను చూపి ప్రతిదనలు ప్రభుత్వానికి పంపగా ఇంతలో ప్రభుత్వం మారడంతో తాను దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా ఆయన సహృదయంతో ప్రయత్నించి



పారిశ్రామిక పార్కు సాధించి కొన్ని పరిశ్రమలు తేగా వాటిని కుప్పంకు ఈ ముఖ్యమంత్రి తరలించారని, మరో కంపెనీని గౌతంరెడ్డి తేగా దాన్ని ముఖ్యమంత్రి కడపజిల్లాకు తరలించారని, అన్న ఆశయసాధన అని వచ్చిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి రెండేళ్ళలో పరిశ్రమను తేగలిగారా, అభివృద్ధి చేయగలిగారా ఆయన ప్రశ్నించారు. తాను సొంతనిధులు 4.5కోట్లతో ఆత్మకూరులో బస్టాండు నిర్మించామంటుంటారని, అసలు స్వంత నిధులు కాకుండా ప్రభుత్వం నుండి సాధించలేరా అని ఆయన ప్రశ్నించారు. అదీగాక కోట్లాదిరూపాయలంటూ రేకులషెడ్ వేస్తారా, ఎంత వ్యయం అయిందో వివరంగా లెక్కలు చెబుతారా అని ఆయన సవాల్ చేశారు.తాము గతంలో తమ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిస్తే వందలాదికోట్ల రూపాయల అభివృద్ధికి నిధులు సాదించేవారమని, రైతులకు వర్షాభావ పరిస్థితిలో కూడా సాగునీరందించగలిగామని, ప్రస్థుతం సాగునీరివ్వగలిగారా అని ఆయన ప్రశ్నించారు. ప్రజలు అన్నీ గమనించారని, సమర్థుడైన, గతంలో అనూహ్య అభివృద్ధి సాధించిన ఆనం రామనారాయణరెడ్డి తమ అభ్యర్థిగా పోటీచేస్తున్నారని, సేవా ప్రధాత వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంపిగా పోటీచేస్తున్నారని, వారి విజయం ఖాయమైందని, తమ ప్రభుత్వం వచ్చాక ఆత్మకూరులో అనూహ్యంగా అభివృద్ధి సాధిస్తామని కన్నబాబు పేర్కొన్నారు. ఈసమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, జిల్లా అధికారప్రతినిధి చంద్రా వెంకటసుబ్బానాయుడు, టిడిపి నాయకులు గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, ఏనుగంటి నాగయ్యచౌదరి, వల్లూరు వెంకటరమణారెడ్డి, రాపూరు జనార్ధన్‌రెడ్డి, దామినేని పెంచలనరశింహులు నాయుడు, మంతు యానాదిరెడ్డి, మొగల్ యస్థాని, పెంచలనాయుడు, పచ్చా వెంగయ్యనాయుడు, పఠాన్ సాబ్జాన్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు నియోజకవర్గం

# బండారుపల్లిలో పలువురు వైసీపీ లో చేరిక



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆదివారం బండారుపల్లి గ్రామం లో రూరల్ వైఎస్ఆర్సిపి నాయకుల సమక్షంలో తెలుగుదేశం పార్టీ నుండి వైస్సార్ సిపి పార్టీ లో పలువురు చేరారు. మండల జెసి ఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర నాయుడు సమక్షంలో బండారుపల్లి నాయకులు కొనంకి వెంకటప్ప నాయుడు, కొనంకి వెంకటేశ్వర్లు నాయుడు, ఇప్ప గుంట హరిబాబు నాయుడు, చిన్నం పెంచల్ నాయుడు తదితరులు..వైసీపీ లో చేరారు. వారికి వైసీపీ కండువాలు వేసిన రాజేంద్ర నాయుడు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### గిరిజన మహిళాప్రజాప్రతినిధిని కించపరచడం తగునా పెద్దాయనా- కౌన్సిలర్ "సూరా"



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఉన్న గిరిజన మహిళను కించపరచడం, కులంపేరుతో మాట్లాడడం తగునా పెద్దాయనా అంటూ మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డిని ఆత్మకూరు వైసిపి రెబల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి ప్రశ్నించారు. ఆయన ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ వైసిపిని వీడి తెలుగుదేశంలో చేరారు. కాగా మర్రిపాడు మండలంలోని ఓ గ్రామంలో మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ గిరిజన మహిళ గోపారం వెంకటరమణమ్మనుద్ధేశించి కులంపేరు చెప్పి విమర్శించడం, ఆమె 10 పైసలు విలువలేదని, టిడిపికి అమ్ముడుపోయారని విమర్శించగా ఈవిషయం సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో ఆమె స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈవిషయమై సూరా భాస్కరరెడ్డి మాట్లాడుతూ ఎవరైనా తెలుగుదేశంలోకి వస్తే డబ్బుకు అమ్ముడుపోయినట్లు, వైసిపిలోకి ఎవరైనా వస్తే అది అత్యంత గౌరవమైనట్లు భావించడం విడ్డూరంగా ఉందన్నారు. సంగం సర్పంచ్ రమణమ్మను వైసిపివారు తీసుకెళ్ళినపుడు ఈ నీతులు పెద్దాయన రాజమోహన్‌రెడ్డికి గుర్తుకురాలేదా అని ప్రశ్నించారు. ఒక గిరిజన మహిళా ప్రజాప్రతినిధిని కులంపేరుపెట్టి తూలనాడడం అత్యంత విచారకరమని, గిరిజన జాతినే అవమానించారని భాస్కరరెడ్డి పేర్కొన్నారు. మేకపాటి ఆమెను అవమనించిన విషయమై భాస్కరరెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈసమావేశంలో గిరిజన నాయకులు గుర్నాధం శ్రీనయ్య, నాగులూరు చిన్నబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గం

## మేకపాటి ని ఆశీర్వదించండి



**వరికుంటపాడు మేజర్ న్యూస్** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటుతో మేకపాటి ని ఆశీర్వదించాలని వైసిపి నాయకులు ముడియాల మురళీకృష్ణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వరికుంటపాడు మండలం లోని పాపన్న గారి పల్లి, కోట వర్ధన్ పల్లి విరువూరు, గ్రామాలలో మండల కన్వీనర్ మండలపు తిరుపతి నాయుడు, మాజీ ఉదయగిరి మార్కెట్ చైర్మన్ షేక్. ఆలీ అహ్మద్, ముడియాల మురళీకృష్ణారెడ్డి, అంబటి రాజేష్ యాదవ్ లు ప్రతి ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ముడియాల మురళీకృష్ణ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మోసపూరిత మాటలను ప్రజలెవరూ నమ్మవద్దని, ఇచ్చిన హామీలను నెరవేర్చే వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు రానున్న ఎన్నికల్లో నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పాటునందించే మేకపాటి కుటుంబానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేసే మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని ఎమ్మెల్యేగా విజయసాయిరెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని జగనన్నకు బహుమతి గా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు షేక్ జిలాన్ భాష, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మాగంటి శ్రీనివాసులు, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దాసరి ఓబయ్య, మహిళా అధ్యక్షురాలు బత్తిని కొండమ్మ, వైసిపి నాయకులు గోను శ్రీకాంత్, మాజీ సర్పంచ్ వెంకట రమణయ్య, అంబటి నారా యణ, గంగవరపు శ్రీనివాసులు, ముడియాల ఫకీర్ రెడ్డి, బొల్లా మురళి, చెంచు రెడ్డి,మనం మస్తానయ్య, జాజం వెంకటేశ్వర్లు నర్సారెడ్డి, ఆంజనేయులు, పాలకొల్లు తిరుపతి రెడ్డి,పగడాల మాధవ్ కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

## బాబును మళ్ళీ రప్పిద్దాం



**సీతారామపురం మేజర్ న్యూస్** మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆదివారం జరిగిన బాబును మళ్లీ రప్పిద్దాం అనే కార్యక్రమంలో కాకర్ల సురేష్ గారి ఆదేశాల మేరకు ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసినటువంటి అరాచకాలను దారుణ లను మోసాలను ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు ఏ విధంగా చేరవేయాలి , రాబోయే 20 రోజులలో నిర్వహించాల్సిన కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యవంతులు చేయాలో దిశా దశలను నిర్దేశించారు. ఈ కార్యక్రమానికి అన్ని మండలాల నాయకులు సహకరించాలని చంద్రబాబు నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర, పార్లమెంట్ మహిళ కార్యనిర్వాహ కార్యదర్శి కలివెల జ్యోతి, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గద్దె రామకృష్ణ, ఉదయగిరి నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి చల్లాప్రసాద్, ఉదయగిరి నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి వేములపాటి మణి,నియోజ కవర్గ తెలుగు యువత కార్యదర్శి ఎ.రఘు, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు ఉమా సాయిరామ్ , ఉదయగిరి మండల తెలుగు యువత అధ్యక్షుడు సయ్యద్ సందాని,జలదంకి మండల ఐటీడీపీ అధ్యక్షుడు ఏగూరి రఘు, వింజమూరు మండల తెలుగు యువత అధ్యక్షుడు మాదినేని నరేంద్ర, వరికుంటపాడు మండలం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు

# సేవా దృక్పథం కలిగిన వేమిరెడ్డిని, కాకర్లను గెలిపించండి.....

### జె.ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం...



**సీతారామపురం మేజర్ న్యూస్** ప్రజలకు మంచి చేయాలని ఆలోచన కలిగిన మరియు ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో వస్తున్నటువంటి నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని మరియు ఉదయగిరి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కాకర్ల సురేష్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆదివారం సోంపల్లి గ్రామంలో జరిగిన ప్రచారంలో బూత్ ఇంచార్జ్ జె ఇజ్రాయిల్ గ్రామస్తులను కోరారు. అనంతరం ఇజ్రాయిల్ మాట్లాడుతూ సీతారాంపురం మండలంలోని ఏ గ్రామంలోకి వెళ్లిన ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తోందని, మరి ముఖ్యంగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతున్నారని తెలిపారు. ఈ స్పందన చూస్తుంటే తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు., నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాజకీయాల్లో కి సంపాదన కోసం రాలేదని ఇప్పటికే జిల్లాలోని ప్రతి గ్రామంలోతన సొంత నిధులతో త్రాగునీరు అందిస్తున్నారని అటువంటి వ్యక్తి గెలిస్తే అనేక సేవా కార్యక్రమాలు చేస్తాడని తెలిపారు, అదేవిధంగా కాకర్ల సురేష్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉదయగిరి నియోజకవర్గం అంతట అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొంది ఉన్నాడని అలాంటి వ్యక్తులను గెలిపించుకుంటే అభివృద్ధికి పెద్దపెట్టవేసి అభివృద్ధి కార్యక్రమాలు అనేకం చేస్తారని తెలిపారు. అభివృద్ధి చేసే నాయకుల్ని మనం ఎన్నుకోవాలని ప్రజలను ఇజ్రాయిల్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్నెల్లి ప్రభాకర్ రెడ్డి, కల్లూరి రామచంద్రారెడ్డి, గొల్లపల్లి ఓబయ్య, సుధాకర్, ఆదాము, సుధాకర్, రాజారత్నం, దేవయ్య,ఇర్ల వెంకటరమణమ్మ, మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బొట్టు పెట్టి చెబుతున్న టిడిపికే మా ఓటు..!

### కాకర్ల సురేఖకు ఆశీర్వాదాలు

### అందించిన ముస్లిం మహిళా సోదరులు..!

### ఉదయగిరిలో కాకర్ల సురేఖ ఇంటింటి ప్రచారం..!



**ఉదయగిరి మేజర్ న్యూస్** ఉదయగిరి పట్టణంలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గారికి ఓటు వేయాలని ఆయన మరదలు కాకర్ల సురేఖ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ సర్పంచ్ ఎస్ కే రియాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచారంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉదయగిరి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముస్లిం వేషధారణలో కాకర్ల సురేఖ ఓట్లను అభ్యర్థించారు. చంటి బిడ్డలను సంకన ఎత్తుకున్నారు. ముస్లిం మహిళలతో మమేకమై వారి సాధక బాధలను విన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే మీ కష్టాలు తీరుతాయని తెలిపారు. ముస్లిం మహిళలు మంగళ హారతులు ఇచ్చి బొట్టు పెట్టిమరి తెలుగుదేశానికే మా ఓటు అని నినాదాలు చేశారు. జిల్లా ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి భవిష్యత్తు అని, లేకుంటే అంధకారం లోకి వెళ్తామని కాకర్ల సురేఖ తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా విశేష సేవలు అందిస్తున్న మా బావ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గారికి అదేవిధంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అభిమానులు ముస్లిం సోదరులు తదితరులు ఉన్నారు.

# వైస్సార్సీపీ నుంచి తెలుగుదేశం లోకి పలువురు చేరిక



**విడవలూరు మేజర్ న్యూస్ )**విడవలూరు మండలం రామతీర్థం, రాముడుపాళెం గ్రామాలకు చెందిన 100 మంది వైసిపి కార్యకర్తలు కోవూరు ఎన్డీఏ శాసనసభ అభ్యర్థిని శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. తెలుగుదేశం పార్టీలో చేరిన తంబి రవి, సుకుమార్ సురేష్, శివకృష్ణలు మాట్లాడుతూ వైసిపి పాలనలో మత్యకారులకు ఎటువంటి ప్రయోజనం జరగలేదన్నారు. మత్స్యకారులను ఆదుకునేది తెలుగుదేశం పార్టీయేనని అందుకే తాము టిడిపిలో చేరుతున్నట్లు తెలిపారు. సేవాభావం కలిగిన వేమిరెడ్డి దంపతుల నాయకత్వంలో పని చేస్తామన్నారు. ప్రజాసేవ చేసేందుకు రాజకీయాలలోకి వచ్చిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని కోవూరు ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని నెల్లూరు ఎంపీగా గెలిపించు కుంటామన్నారు.

# కన్నబాబు విమర్శలు అర్ధరహితం -వైసిపినేతలు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో అభివృద్ధి లేదని, మేకపాటి కుటుంబీకులు ఎస్సీ,ఎస్టీలను నిర్లక్ష్యం చేస్తున్నారని, తదితర తెలుగుదేశం నేత చేసిన విమర్శలు అర్ధరహితమని, ప్రజలు విశ్వశించబోరని వైసిపి నేతలు తీవ్రంగా విమర్శిలు చేస్తూ మాట్లాడారు. ఆదివారం కన్నబాబు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వైసిపి ఎమ్మెల్యేమీద, ఆ ప్రభుత్వంమీద తీవ్రంగా విమర్శిలు చేశారు. దాంతో వైసిపి నాయకులు ఆత్మకూరులోని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండల జెడ్పిటిసి మెంబర్ పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, మండల జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్రనాయుడు, ఆత్మకూరు ఎస్‌ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ సానా వేణుగోపాల్‌రెడ్డి, బట్టేపాడు సొసైటి అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, ఉపమండలాధ్యక్షుడు ఉద్దాల పెంచలరావు తదితరులు ప్రసంగించారు. ఆత్మకూరులో అభివృద్ధి లేదనడం హాస్యస్పదంగా ఉందన్నారు. ఎస్సీ,ఎస్టీలు, బిసి మైనారిటీలను సంస్కరవంతంగా ప్రాధాన్యతనిచ్చి గౌరవించే సాంప్రదాయం తమ ఎమ్మెల్యేదని, వైసిపి ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని , కన్నబాబు వందకోట్ల రూపాయలు నిధులు తెచ్చానన్నారని, ఎక్కడ ఏ పనులు చేశారో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. తమ పార్టీ గుర్తుపై గెలిచిన మున్సిపల్ చైర్‌పర్సన్ తదితరులు ప్రలోభాలకు లొంగి పార్టీ మారారని, మున్సిపల్ చైర్‌పర్సన్ ఏడాదిక్రితమే కన్నబాబుకు ఫోన్‌చేసి మనస్థాపం చెందిందంటున్నారని, మరి అప్పుడే ఎందుకు తమ పార్టీలోకి తీసుకోలేదని, ఎన్నికలు వచ్చాక ఆ విషయం గుర్తుకొచ్చిందా అని వారు ప్రశ్నించారు. స్వంత నిధులతో ఎమ్మెల్యే ఆత్మకూరులో బస్టాండు నిర్మిస్తే విమర్శిస్తారా, అమ్మపెట్టదు అడుక్కోనివ్వదు అన్న చందంగా ఉందని వారు ఎద్దేవా చేశారు. రెండేళ్ళ కరోనాతో అన్నీ పనులు సాధ్యంకానిమాట వాస్తవమేనని, అయితే అనంతరం జరిగిన అభివృద్ధి గ్రామాల్లో కానరావడం లేదా అని వారు ప్రశ్నించారు. ఎస్టీమహిళకు గౌరవం దక్కలేదంటున్నారని, మరి ఆమె గౌరవంగా తమ పార్టీ గుర్తుద్వారా వచ్చిన పదవికి రాజీనామా చేసి వెళ్ళితే సబబుగా ఉంటుందికదా అని వారు పేర్కొన్నారు. ఈసమావేశంలో బి.చిరువెళ్ళ, పమిడిపాడు, మహిమలూరు సర్పంచ్‌లు బొలిగర్ల వెంకటేశ్వర్లు, మాలెపాటి సతీష్‌నాయుడు, పి.చంద్రశేఖర్,వైసిపి నాయకులు గడ్డం శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అల్లిమడుగు పంచాయతీ కడనూతల వైసీపీ నుండి భారీ చేరికలు

**- టీడీపీ లో చేరేందుకు తరలివచ్చిన కడనూతల గ్రామం**

**- వైసీపీ పై విరక్తి చెంది టీడీపీ లో చేరామన్న నాయకులు**

**- బోగోలు లో రికార్డు మెజారిటీ టీడీపీ కి తీసుకొస్తామని వెల్లడి**



**బోగోలు మేజర్ న్యూస్ :**బోగోలు మండలం అల్లిమడుగు పంచాయతీ కడనూతల గ్రామ వైసీపీ నాయకులు భారీ ఎత్తున వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.. శనివారం రాత్రి కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బోగోలు మండల టీడీపీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శెట్టిపల్లి రమణయ్య, మాజీ సర్పంచ్ చల్ల నారాయణ, పత్రి రవి, శెట్టిపల్లి హరి, మాధవయ్య, రాజశేఖర్, శ్రీనివాసులు, కొట్టే కిరణ్, తదితర 30 కుటుంబాలు వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి.. ఎన్ డిఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి వారిని తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.. పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ అధికారం ఉండి కూడా ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని, సర్పంచ్ లుగా ఉండి కూడా గ్రామాల్లో మేము ఎలాంటి కార్యక్రమాలు చేసుకోలేని పరిస్థితి ఉందని తెలిపారు.. చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేస్తాడన్న నమ్మకంతో, క్రిష్ణారెడ్డి సేవా కార్యక్రమాలు చూసి, కావలి ని అభివృద్ధి చేస్తాడన్న విశ్వాసంతో, వైసీపీ పై విరక్తి చెంది టీడీపీ లో చేరడం జరిగిందన్నారు.. బోగోలు మండలంలో ఇప్పటివరకు ఎవరూ సాధించని రికార్డు మెజారిటీ టీడీపీ కి తీసుకొని వచ్చి కావ్య క్రిష్ణారెడ్డిని ఎమ్మెల్యే గా చేసుకుంటామని తెలిపారు.

# కమ్మవారి పల్లిలో గడ్డివాములు దగ్ధం

**నష్టం అంచనా నాలుగు లక్షలు పై మాటే**

**ఆకతాయిల పైనే అనుమానం**



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం కమ్మవారిపల్లి గ్రామంలో ఆదివారం గడ్డివాములు దగ్ధమై బూడిద అయ్యాయి. వివరాల్లోకెళితే గ్రామానికి చెందిన నాగుల గుంట చిన్నారెడ్డి, దేవి రెడ్డి రామకృష్ణారెడ్డి తోపాటు ఊరిబిండి సహోదరులు శ్రీధర్ రెడ్డి పెంచల్ రెడ్డిల కు చెందిన మొత్తం 34 ఎకరాలకు సంబంధించి నాలుగు గడ్డివాములు అగ్నికి ఆహుతయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న సోమశిల ఎస్సై వి. సుబ్బారావు మధ్యాహ్నం 12 గంటలకు హుటా హుటినా సిబ్బందితో గ్రామానికి వెళ్లారు. గ్రామస్తులతో కలిసి ఎస్సై కొన్ని గంటలపాటు మంటలు ఆర్పేందుకు తీవ్రంగా శ్రమించారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకునే లోగా గడ్డివాములు సగానికి పైగా కాలిపోయాయి.నీళ్లతో సిబ్బంది మంటలను ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ సాయంత్రం ఏడు గంటల వరకు అగ్ని కీలలు అదుపులోకి రాలేదు. ప్రమాదంలో పచ్చని చెట్లు సైతం పైవరకు కాలిపోయాయి. ప్రమాద సంఘటనతో సుమారు 4లక్షల కు పైగా నష్టం వాటిల్లి ఉండవచ్చని ప్రాథమిక అంచనా వేశారు. గడ్డివాములను గుర్తుతెలియని ఆకతాయిలు మంటలు రగిలించి ఉంటారని గ్రామస్తులు బాధితులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సర్వత్ర కోరుతున్నారు.

# టిడిపిలో చేరిన 41 డివిజన్ నేతలు



**నెల్లూరు (మేజర్ న్యూస్)** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 41వ డివిజన్, ఉయ్యాలకాలవకట్ట కి చెందిన పురని కృష్ణ, ముద్దుగూరు వినయ్, నాగరాజు, శ్రీనివాసులు, చెంచు నాగయ్య మరియు వారి మిత్రబృందం ఆదివారం నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు రూరల్ తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మజ్జారి రామకృష్ణ, గౌసియా, డ్యానీ, పుచ్చా, బూందీ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆత్మీయ సమావేశం

**నెల్లూరు (మేజర్ న్యూస్)**బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ సింగ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 47 వార్డ్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నెల్లూరు నగరంలోని కామాటి వీధిలో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం యశ్వంత్ సింగ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి నీ చూసి ప్రజలు అందరు కూడా మన మోడీని 3వ సారి భారత దేశ ప్రధానమంత్రి గా చేయాలని కంకణం కట్టుకుని ఉన్నారు . ఎన్డీఏ కూటమిలో 400 ఎంపీ సీట్లు వస్తాయని చెప్పారు. నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నగర అభ్యర్థి పొంగూరు నారాయణ, రూరల్ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశిధర్ రెడ్డి, పొంగురు నారాయణ కుమార్తె సింధు నెల్లూరు సిటీ బీజేపీ కన్వీనర్ మీడతల రమేష్, బీజేపీ చిన్న బజార్ మండల అధ్యక్షులు జగదీష్ పాల్గొన్నారు.



ఈ కార్యక్రమంలో నారాయణ కుమార్తె సింధు, బీజేపీ నాయకులు కార్తీక్, పెంచలయ్య, రాజశేఖర్, చెంగయ్య, ఖాదర్, శివ, నాగేంద్ర, మురళి, ముకేశ్, సుమన్,సాయి, కమల్, ఆకాష్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# కావలి నియోజకవర్గం

## నేడు పసుపులేటి సుధాకర్ నామినేషన్



**నెల్లూరు (మేజర్ న్యూస్ )**కావలి నియోజకవర్గం నుంచి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పిఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ ఈరోజు ఉదయం 10 గంటల 40 నిమిషాలకు స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు ఆదివారం ఆయన కార్యాలయం నుంచి మేజర్ న్యూస్ కి తెలిపారు. ఈరోజు ఉదయం కావలి పట్టణం లోని కలుగోళ్ళమ్మ గుడిలో పూజలు నిర్వహించి అనంతరం ఆర్టిసి బస్టాండ్ నుంచి ర్యాలీగా బయలుదేరి ఉదయం 10:40 నిమిషాలకు ఆర్డిఓ కార్యాలయంలో స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు పసుపులేటి సుధాకర్ ఒక ప్రకటన లో తెలిపారు.

## వైసిపి యువజన విభాగం అధికార ప్రతినిధిగా సమీర్ ఖాన్



**నెల్లూరు (మేజర్ న్యూస్ )**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా సమీర్ ఖాన్ ను నియమించారు ఈ మేరకు వైసిపి రాష్ట్ర కమిటీ అధికారికంగా ప్రకటన జారీచేసింది. వైసిపి మైనార్టీ నేతగా క్రియాశీలకంగా పనిచేయడంతో పాటు జిల్లాలో సోను సూద్ ట్రస్ట్ తరపున అనేక సేవా కార్యక్రమాలను ఆయన నిర్వహించారు. తాజాగా రాష్ట్ర అధికార ప్రతినిధి పదవి దక్కింది.

## వైసీపీ జిల్లా కార్యదర్శిగా చీదెళ్ళ కిషన్



**నెల్లూరు ( మేజర్ న్యూస్)**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా చీదెళ్ళ కిషన్ ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీ నుంచి ఆదివారం అధికారికంగా ప్రకటన జారీ చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నేతగా ఆయన పలు కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. జేసీస్ క్లబ్ తరఫున జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలను నిర్వహించారు. తాజాగా ఆయనను జిల్లా కార్యదర్శిగా నియమించారు

# సర్వేపల్లి నియోజకవర్గం

# సంక్షేమ ప్రదాతకు అండగా నిలవండి



వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

**తోటపల్లిగూడూరు (మేజర్ న్యూస్ )**సర్వేపల్లి నియోజకవర్గంలో రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు అందులో భాగంగా తోటపల్లి గూడూరు మండలంలోని వరిగొండ గ్రామంలో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా స్థానికులు ఆయనకు భారీ గజమాలతో స్వాగతం పలికారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటామని ఈ సందర్భంగా వందలాదిమంది ప్రకటించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గత ఐదేళ్లుగా పేదల సంక్షేమం కోసం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలను మంత్రి కాకాని గుర్తు చేశారు. సంక్షేమం అభివృద్ధి కొనసాగాలంటే వైసిపిని మరోసారి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సర్వేపల్లి నియోజకవర్గం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గతంలో కంటే భారీ మెజారిటీ సాధించే దిశగా దూసుకుపోతుందన్నారు.

## ఆనం గెలుపుని ఎవరు ఆపలేరు

### టిడిపి మండల అధ్యక్షురాలు



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** ఆత్మకూరు నియోజకవర్గంలో ఆనం రామనారాయణ రెడ్డి పై ప్రజాధరణ రోజురోజుకు పెరుగుతోంది. అభివృద్ధి ఎవరితో సాధ్యమన్నది ఓటరు యుక్తితో ఆలోచన చేస్తున్నారని ఆయన గెలుపుని ఎవరు ఆపలేరని అనంతసాగరం మండల టిడిపి మండల అధ్యక్షురాలు మునగపాటి సునీత అన్నారు. మండలంలోని ముస్తాపురం, అగ్రహారం గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ప్రతి ఓటర్లను కలిసి టిడిపి పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చే భవిష్యత్తు భరోసా ను వివరించి ఆనం ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మునగపాటి సుబ్బరాజు, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకుడు పాతపాటి మధుసూదన్ రెడ్డి, కాసా పెద్ద సూరారెడ్డి, అక్కల రెడ్డి శ్రీనివాసుల రెడ్డి, కల్లూరు రాజశేఖర్ రెడ్డి, ధని రెడ్డి ఈశ్వర్ రెడ్డి, కాసా సుబ్బారెడ్డి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పేదరికాన్ని నిర్మూలించే సూపర్ సిక్స్ గ్యారంటీలు

### -నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారంలో టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు సిటీ నియోజకవర్గం 15వ డివిజన్ లోని పలు ప్రాంతాల్లో నేడు టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి టీడీపీ,జనసేన,బీజేపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పొంగూరు నారాయణ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు నిరుపేదలు నివసించే ప్రాంతాల్లో ప్రచారం చేయడం జరిగిందని, ఏ ఇంటికి వెళ్తున్నా తమను అపూర్వంగా ఆదరిస్తున్నారని అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీలో భాగంగా చెప్పిన సూపర్ సిక్స్ గ్యారెంటీలు ప్రజల్లో బలంగా పాతుకుపోయి ఉన్నాయని, నేడు కూటమికి లభిస్తున్న అపూర్వ స్పందనకు బీజం అక్కడే పడిందని అన్నారు. నిరుపేదలను అభివృద్ధి చేసేలా పూర్ టూ రిచ్, ప్రతి ఇంటికీ రక్షిత త్రాగునీరు, బీసీల అభివృద్ధికి రక్షణ చట్టం, విద్యార్థులకు, యువతకు స్వయం ఉపాధి కోసం, ఉద్యోగాల కోసం యువగళం, రైతులకు తోడుగా అన్నదాత, మహిళల అభ్యున్నతి కోసం మహాశక్తి తదితర పథకాలు రానున్నాయని, ప్రతి ఒక్కరి ఆశలు, ఆశయాలు నెరవేర్చడమే కాకుండా రాష్ట్రాభివృద్ధి విస్తృతంగా జరిగేలా రానున్న ప్రభుత్వ పనితీరు ఉంటుందని అన్నారు. వచ్చే ప్రభుత్వంలో నెల్లూరు నగరం నుండి బలమైన ప్రాతినిధ్యం కోసం ఎంపీగా వీపీఆర్ని, ఎమ్మెల్యేగా నారాయణ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఒక్కరినీ అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొదలకూరు పోలీస్ స్టేషను ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ




**పొదలకూరు (సూర్య) మేజర్ న్యూస్..** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ %ఖ%.ఆరీఫ్ హాఫీజ్ ఆదివారం  ఆకస్మిక తనిఖీ చేశారు.పొదలకూరు సర్కిల్ ఆఫీసు పరిధులు, భౌగోళిక స్థితిగతులు, క్రిటికల్ పోలింగు స్టేషన్లు, తాజా పరిస్థితులు, తదితర వివరాలను సీ.ఐ.రాంబాబు  అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉంటూ, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేలా సంసిద్ధంగా ఉండాలన్నారు.అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. చెక్ పోస్టు వద్దే కాకుండా ప్రత్యామ్నాయ దారులపై కూడా నిఘా ఉంచాలన్నారు.అన్ని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో కేంద్ర సాయుధ దళాలతో రూట్ మార్చ్ నిర్వహించి, ప్రజలు వారి యొక్క ఓటు హక్కు ను స్వేచ్ఛగా నిర్భయంగా వినియోగించుకునేలా భరోసాను కల్పించాలని ఆదేశించారు.ఎన్నికల ట్రబుల్ మాంగర్స్, రౌడీ షీటర్లను వెంటనే బైండోవర్ చేసి, వారి కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. నాన్ బెయిలబుల్ వారెంట్లను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు.ఎన్నికల నియమ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నియమావళిని అందరూ పాటిస్తూ వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా ఎన్నికల నియమావళిని అతిక్రమించినట్లు సమాచారం తెలిస్తే సి-విజిల్ యాప్ ద్వారా, టోల్ ఫ్రీ నంబర్ 112 లకు కాల్ చేసి,  సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

## ఆత్మకూరులో అధికదపాలు కాంగ్రెస్ గెలుపు





### -నేడు “ఆనం” X “విక్రం”

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడినప్పటినుండి అధికదపాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించగా 3దపాలు ఇండిపెండెంట్లు విజయం సాధించడం విశేషం. ఈదపా ఎన్నికల్లో ఆనం,మేకపాటి కుటుంబాల నేతలు తలపడుతున్నారు. తెలుగుదేశం అభ్యర్థిగా మాజీ మంత్రి,సీనియర్‌నేత ఆనం రామనారాయణరెడ్డి, వైసిపి అభ్యర్థిగా స్థానికఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిలు పోటీచేయనున్నారు. ఆనం అభివృద్ధిప్రదాతగా పేరుగాంచగా విక్రం నిత్యం ప్రజల్లో తిరిగిననేతగా పేరుగాంచారు. ఇరువురిమద్యద పోటీ మాత్రం రసవత్తరంగా ఉంది. ఆత్మకూరు నియోజకవర్గ చరిత్ర చూస్తే 1952లో ఈ నియోజకవర్గంలో ప్రప్రధమంగా ఎన్నికలు జరిగాయి. ఇప్పటివరకు 17దపాలు ఎన్నికలు జరుగగా 9దపాలు కాంగ్రెస్ అభ్యర్థులు, రెండు దపాలు తెలుగుదేశం అభ్యర్థులు, 3దపాలు ఇండిపెండెంట్ అభ్యర్థులు, 3దపాలు వైఎస్ఆర్‌కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. బెజవాడ, ఆనం, మేకపాటి, తదితర పెద్దపెద్ద కుటుంబాలకు చెందిన వారు ఇక్కడ పోటీచేసి గెలుపొందగా అత్యధికంగా 3దపాలు శాసనసభ్యులుగా విజయం సాధించిన ఘనత డాక్టర్ బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డికి దక్కింది. నాయకులు వైరైనా మేకపాటి కుటుంబానికి చెందిన నేతలు 3దపాలు, ఆనం కుటుంబానికి చెందిన నేతలు నాలుగుదపాలు శాసనసభ్యులయ్యారు.ఈనియోజకవర్గంలో జాతీయపార్టీలను కాదని స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేసిన వారు 3దపాలు గెలుపొందారు. మరో నెలరోజుల్లో జరునున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆనం-మేకపాటి కుటుంబాలకు చెందిన నాయకులు పోటీచేయనున్నారు. ఈదపా ఎన్నికల్లో సీనియర్ నేత, ఆనం కుటుంబానికి చెందిననేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామాత్యులుగా వ్యవహరించిన తాజా వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేయనుండగా ఆయనపై తలవనితలంపుగా రాజకీయాల్లో ప్రవేశించిన స్వల్ప అనుభవంమాత్రమే కలిగిన, తాజా ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి కుటుంబానికి చెందిన మేకపాటి విక్రమ్‌రెడ్డి వైసిపి అభ్యర్థిగా పోటీచేయనున్నారు. ఇక్కడ మేకపాటి గౌతంరెడ్డి రెండు దపాలు వైసిపి తరపున పోటీచేసి గెలుపొంది రాష్ట్ర మంత్రిగా వ్యవహరిస్తూ ఆకస్మిక గుండెపోటుకుగురై మృతిచెందడంతో 2022లో జరిగిన ఉప ఎన్నికల్లో ఆయన సోదరుడు మేకపాటి విక్రమ్‌రెడ్డి వైసిపి అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించి ఎమ్మెల్యేగా కొనసాగుతున్న విషయం విధితమే. 2009లో ఇక్కడ శాసనసభ్యులుగా కాంగ్రెస్ తరపున విజయం సాధించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామంత్రిగా పనిచేసిన ఆనం రామనారాయణరెడ్డి ఈదపా తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేయనున్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 18వదపా సార్వత్రిక ఎన్నికలు త్వరలో జరుగనుండగా తాజా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి వైసిపి అభ్యర్థిగా, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేయనున్నారు. మరి ఈదపా ఆత్మకూరు ప్రజలు అసెంబ్లీకి ఆనంను పంపుతారా, విక్రంను పంపుతారా చూడాల్సి ఉంది.

# బాబు నుంచి భీ ఫారం అందుకున్న మాజీమంత్రి నారాయణ





**- మంగళగిరిలో పార్లమెంట్, అసెంబ్లీ టీడీపీ అభ్యర్థులతో కీలక సమావేశం**

**- పలు అంశాలపై అభ్యర్థులతో సుదీర్ఘంగా చర్చించిన చంద్రబాబు**

**- ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని నారాయణకు, పార్టీశ్రేణులకు సూచనలు**

**- టికెట్ దక్కని వారికి అండగా ఉంటామని ధైర్యంనింపిన చంద్రబాబు**

**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదివారం నెల్లూరు పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు భీ పారాలు అందజేశారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ మేరకు అభ్యర్థులతో చంద్రబాబు బేటీ అయ్యారు. పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రివర్యులు, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణతో పాటు ఇతర అభ్యర్థులకు చంద్రబాబు భీపారాలు అందజేశారు. టీడీపీ విజయం కోసం అభ్యర్థులంతా సమిష్టిగా కృషి చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయాలని కోరారు. టికెట్ దక్కని వారు అధైర్య పడవద్దని, పార్టీ అధికారంలోకి రాగానే సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఆచీతూచీ అభ్యర్థులను ఎంపిక చేసిన ఆయన వారందరికీ భీ-పారాలు అందజేశారు. ఈ క్రమంలో విజయమే లక్ష్యంగా నెల్లూరులో మాజీ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ పావులుకదుపుతున్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా టీడీపీ పరిపాలన ఉంటుందని ప్రజలకు తెలియజేస్తూ... ముందంజలో ఉన్నారు. క్షేత్రస్థాయి నుంచి టీడీపీని బలోపేతం చేస్తూ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో పాటు ఆఖరికి వాలంటీర్లు సైతం టీడీపీలో చేరేలా వ్యూహరచన చేస్తూ టీడీపీ గెలుపే లక్ష్యంగా ముందుకెళుతున్నారు. పార్టీశ్రేణులుకు, ప్రజలకు నమ్మకం కలిగించడంతో పాటు వారి భరోసా పొందుతున్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన కార్పొరేటర్ దామవరపు రాజశేఖర్





**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**నెల్లూరు నగర నియోజకవర్గం పరిధిలోని తొమ్మిదవ డివిజన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ దామవరపు రాజశేఖర్ ఆదివారం చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో దామవరపు రాజశేఖర్ టిడిపి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఆయనకు పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన కార్పొరేటర్ దామవరపు రాజశేఖర్



నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)నెల్లూరు నగర నియోజకవర్గం పరిధిలోని తొమ్మిదవ డివిజన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ దామవరపు రాజశేఖర్ ఆదివారం చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో దామవరపు రాజశేఖర్ టిడిపి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఆయనకు పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు.ం

# చంద్రబాబు పేరు చెబితే గుర్తుకు వచ్చే గొప్పపథకం కరువు-కాటకం





**సేవా కార్యక్రమాలు అందించిన రెండో వ్యక్తిగా అవార్డు పొందా**

**..ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి**

**పొట్టేపాలెం గ్రామంలో రోడ్ షో**

**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్)** నారా చంద్రబాబు నాయుడు 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో, 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి పేరు చెపితే నిద్రలో కూడా కలవరిస్తూ చెప్పగలిగే గొప్ప పథకం ఏమైనా ఉందంటే ఆ పథకం పేరు కరువు-కాటకంలి. చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాలు పాటు రాష్ట్రాన్ని పరిపాలిస్తే ఆ 14 సంవత్సరాలు రాష్ట్రము కరువు కాటకాలతో రాష్ట్రం ఎడారిగా మారిందని ఆ విషయం భారతదేశంలో ఏ ఒక్కరిని అడిగినా కూడా ఠక్కున సమాధానం చెబుతారని వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన పొట్టేపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కరోనా మహమ్మారి తాండవిస్తున్న సమయంలో భారతదేశ వ్యాప్తంగా అక్కడక్కడ ఇరుక్కుపోయి ప్రాణభయంతో ఉన్న తెలుగువారిని వారి వారి ప్రదేశాలకు చేరవేసే కార్యక్రమంలో నా సొంత నిధులు ఇచ్చి వారందరిని వారి స్వగృహాలకు పంపడం జరిగిందన్నారు. అదే కరోనా కష్టకాలంలో నెల్లూరు జిల్లా ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని 40 లక్షల రూపాయలను జిల్లా ఉన్నతాధికారులకు వారికి కావాలంటే రికార్డుల పరంగా చూసుకోవచ్చని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. ఎన్నికలకు ముందు చెప్పిన మాటను తప్పకుండా నెరవేర్చిన వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఆయన పేరు చెబితే అనేక సంక్షేమ పథకాలు నేడు రాష్ట్రములో గుర్తుకు వస్తున్నాయని రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. పార్లమెంట్ లో 700 మంది ఎంపీలు ఉంటే అందులో సేవా కార్యక్రమాలు చేసిన వారిలో నేను రెండో వ్యక్తిగా కేంద్ర ప్రభుత్వం గుర్తించి నాకు అవార్డు ఇవ్వడం జరిగిందన్న విషయాన్ని అవాస్తవాల ఆరోపణలు చేస్తున్న వ్యక్తులు గుర్తుంచుకోవాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, రాష్ట్ర వైసీపీ జాయింట్ సెక్రెటరీ వై వి రామిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మల్లెం సుదీర్ కుమార్ రెడ్డి, పొట్టేపాలెం గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు పల్లంరెడ్డి సుధాకర్ రెడ్డి, బండి శ్రీకాంత్ రెడ్డి, అల్లా రెడ్డి రవీందర్ రెడ్డి, పల్లంరెడ్డి శేషురెడ్డి, అల్లారెడ్డి వినోద్ రెడ్డి, దొడ్ల కోటేశ్వరరావు, చింత నాగేంద్ర, ఎడవల వెంకటేశ్వర్లు తదితరులతోపాటు వేమిరెడ్డి అశోక్ రెడ్డి, వేమిరెడ్డి హరికృష్ణ రెడ్డి వేమిరెడ్డి హరిశివారెడ్డి, ఎంపీపీ బూడిద విజయకుమార్ యాదవ్, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి, మండల జెసిఎస్ అధ్యక్షులు చేరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు బద్దెపూడి రవీంద్ర, కో-ఆప్షన్స్ సభ్యురాలు సయ్యద్ మొబీన, సీనియర్ నాయకులు చెన్నారెడ్డి హరిచంద్రారెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు ముడియాల రామిరెడ్డి కొండేటి శివారెడ్డి కొట్టే పాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తాళ్లూరు రాము



**నెల్లూరు పొలిటికల్ (మేజర్ న్యూస్ )**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధిగా తాళ్లూరు రాముని నియమించారు. ఈ మేరకు వైసీపీ కేంద్ర కమిటీ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. గతంలో తాళ్లూరు రాము నవనిర్మాణ సేన వ్యవస్థాపక అధ్యక్షులుగా పనిచేశారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధిగా నియమించారు.